ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్

సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 28 : ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర (ఖిల్లా) జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల నిఘాలోనే పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఉదయం 8.15 నుంచి పరీక్షా కేంద్రంలోని విద్యార్థులను అనుమతిస్తారని, 9 గంటలకు గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయొద్దీన్ అస్లాం, కనకమహాలక్ష్మి, బల్క్ అధికారి బుద్ధిరాజ్, శ్రీనాథ్ పరీక్షల నిర్వహణకు ముందు, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సమావేశంలో 57 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

31 వరకు ఓటీఎస్ గడువు పెంపు

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 28 : నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంక్ ఖాతాదారులు, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని ప్రాథమిక సహకార పరపతి సంఘాల రైతుల సౌకర్యార్థం వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)ను ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని తన చాంబర్‌లో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. 40 శాతం వడ్డీ రాయితీ, అపరాధ వడ్డీ 100 శాతం రాయితీతో వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నల్ల చంద్ర శేఖర్‌రెడ్డి, డైరెక్టర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వర్తించి, శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందిని అదనపు డీజీపీ (అడ్మిన్) బస్వారెడ్డి పోలీస్ కమిషనరేట్‌లో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన యేముల వెంకయ్యతో పాటు రుద్రూర్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేసిన కోల విఠల్‌ను సత్కరించారు.
– వినాయక్‌నగర్, ఫిబ్రవరి 28

ఘనంగా జాతీయ సైన్స్ డే

స్నేహ సొసైటీలో అంధ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను తిలకిస్తున్న డీఈవో అశోక్, అధికారులు

పాతంగల్‌లో సైన్స్ ప్రదర్శనలను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 28 : జిల్లాలోని వివిధ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సైన్స్ ప్రదర్శలు ఆకట్టుకున్నాయి. ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థ దివ్యాంగుల పాఠశాలలో అంధ విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలను డీఈవో అశోక్, అధికారులు నర్ర రామారావు, గంగాకిషన్, సౌందయ్య, విజయానందరావు పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. దివ్యాంగ విద్యార్థుల్లో మేథో సంపత్తి పెంచేందుకు కృషిచేస్తున్న స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులను అభినందించారు. కోటగిరి జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. రుద్రూర్‌లోని మాట్రిక్స్ పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన పరికరాలను జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్ పరిశీలించారు. పొతంగల్ పాఠశాలలో, విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. టీయూలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ మామిడాల ప్రవీణ్ ఆధ్వర్యంలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. డిచ్‌పల్లి మండలం ధర్మారంలోని జీనియస్ పాఠశాలలో సర్ సీవీ రామన్, అబ్దుల్ కలాం చిత్రపటాలకు నివాళులర్పించారు. ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో టాటా ఏఐఏ సంకల్పయాత్ర, సైన్స్ డే సందర్భంగా ఎస్‌డీవోఏ భరణి పదోతరగతి విద్యార్థులకు రతన్ టాటా జ్ఞాపకార్థం ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, స్నాక్స్ అందజేశారు. రాంపూర్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు 74 ప్రాజెక్టులు ప్రదర్శించారు. 9వ తరగతికి చెందిన మణిదీప్‌ను హెచ్ఎం గోవర్ధన్, భౌతిక ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఖత్రి బాల శాస్త్రవేత్తగా ఎంపిక చేశారు. ధర్పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. లిటిల్ హార్ట్స్ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని కరస్పాండెంట్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. నవీపేట మండలంలోని శివతండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను ప్రదర్శించారు. వేల్పూర్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బాల్కొండ కేజీబీవీలో విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ జడ్పీ ఉన్నత పాఠశాలలో సోలార్ ఇన్‌సెక్ట్ పరికరాన్ని ప్రదర్శించారు. పంట పొలాల్లో రాత్రిపూట క్రిమికీటకాలను ఆకర్షించి పంటలను రక్షించడంలో ఇది ఎంతో సహాయపడుతుందని విద్యార్థులు తెలిపారు. ముప్కాల్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత, రెంజర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. బోధన్‌లోని శ్రీ విజయసాయి హైస్కూల్‌లోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో నిర్వహించిన ప్రదర్శనకు జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు తిలకించారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణమోహన్, అకాడమిక్ ఇన్‌చార్జి సువర్చల, మేనేజర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు

బోధన్‌లో మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్

ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ..

సంక్షిప్తంగా...

- **వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి** - కోటగిరి, ఫిబ్రవరి 28 : వారం రోజుల్లో ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఎంపీవో చందర్, కార్యదర్శి ముజాఫర్‌బేగ్ ఇంటి పన్ను వసూలు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు యాదవ్, అర్చన, ప్రియాంక, శేఖర్, శ్రావణ్, గంగామణి, జయ పాల్గొన్నారు.
- **టీయూ ఎడ్యుకేషన్ అకడమిక్ కో-ఆర్డినేటర్‌గా సువర్చల** - డిచ్‌పల్లి, ఫిబ్రవరి 28 : తెలంగాణ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్‌గా సువర్చలను నియమిస్తూ వీసీ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు శుక్రవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ప్రస్తుతం ఆమె టీయూ పరిధిలోని సారంగాపూర్ ఎడ్యుకేషన్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సీ)గా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వీసీ యాదగిరిరావుతోపాటు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సాయిలుకు కృతజ్ఞతలు తెలిపారు.
- **పోస్టల్ సేవలపై అవగాహన** - చందూర్, ఫిబ్రవరి 28 : మండలకేంద్రంలో పోస్టల్ జిల్లా సూపరింటెండెంట్ జనార్దన్ రెడ్డి గ్రామస్తులకు పోస్టల్ సేవలపై శుక్రవారం అవగాహన కల్పించారు. పోస్టల్‌లో పథకాలు అందజేస్తున్న బీమా, పెన్షన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.
- **ఘనంగా టైలర్స్ డే** - ధర్పల్లి/ రుద్రూర్, ఫిబ్రవరి 28 : ధర్పల్లి మండలంలోని టైలర్లంతా మండల కేంద్రంలో టైలర్ యూనియన్ మండల అధ్యక్షుడు వెంగల లింబాద్రి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్‌లో టైలర్లు నల్లబ్యాజ్జీలు ధరించి నిరసన తెలిపారు. టైలర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల కన్వీనర్ మేటు వారి నరేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా దర్జీల బతుకులు మారలేదని, దర్జీలకు వంద శాతం సబ్సిడీపై కుట్టుమిషన్లు, విద్యుత్ సరఫరా చేయాలని, టైలర్ వృత్తి చేసే 50 ఏండ్లు దాటిన వారికి రూ. 10 వేల పెన్షన్ అందజేయాలని కోరారు.
- **వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ** - డిచ్‌పల్లి (ఇందల్వాయి), ఫిబ్రవరి 28 : జిల్లా బీఎన్ఆర్‌కేఎస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం మహాసభ ఈ నెల 5న బోధన్‌లోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు సభాధ్యక్షుడు సల్ల శ్రీనివాస్ రావు తెలిపారు. సభకు సంబంధించిన పోస్టర్లను ఇందల్వాయి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు.

పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలి

- బకాయిలు చెల్లించకుంటే దుకాణాలను సీజ్ చేస్తాం
- నగరపాలక కమిషనర్ దిలీప్‌కుమార్ హెచ్చరిక

కంఠేశ్వర్, ఫిబ్రవరి 28 : జిల్లాకేంద్రంలోని వ్యాపారులు పన్ను చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని పలు వ్యాపార వాణిజ్య సముదాయాలను శుక్రవారం తనిఖీ చేసి మాట్లాడారు. నగరంలో బకాయిలు ఉన్న వారికి 20 వేలకు పైగా నోటీసులు అందజేశామని, పన్ను చెల్లించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. వినాయకనగర్‌లో ఉన్న ఐస్‌క్రీమ్ పార్లర్ నిర్వాహకులు కొన్నేండ్లుగా పన్ను చెల్లించకపోవడంతో షాపును సీజ్ చేశారు. పలు వ్యాపార సముదాయాల ట్రేడ్ లైసెన్స్‌లు పరిశీలించి, పన్నులు చెల్లించాలని ఆదేశించారు. తనిఖీల్లో డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

క్షయవ్యాధి లక్షణాల గుర్తింపుపై అవగాహన

ఖలీల్‌వాడి , ఫిబ్రవరి 28 : వైద్యారోగ్య శాఖ టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో పిల్లల్లో క్షయవ్యాధి లక్షణాల గుర్తింపుపై జిల్లాకేంద్రంలోని సీడీపీవో కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. 0-14 సంవత్సరాలలోపు పిల్లల్లో క్షయ వ్యాధి గుర్తించడం, లక్షణాలపై టీబీ అలర్ట్ ఇండియా జిల్లా సమన్వయకర్త అమృత రాజేందర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీవో సౌందర్య, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది ఉన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై వర్క్‌షాప్

డిచ్‌పల్లి (ఇందల్వాయి), ఫిబ్రవరి 28 : ఇందల్వాయి అటవీ అధికారి కార్యాలయంలో అటవీ అగ్నిప్రమాదాల నివారణపై శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి అటవీ రేంజ్ అధికారి రవిమోహన్ భట్ మాట్లాడుతూ.. అటవీ సంరక్షణ బాధ్యత ప్రజలందరిపై ఉన్నదన్నారు. అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదాలు సంభవిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనంత్‌రావు, పీహెచ్‌సీ వైద్యుడు శ్రీశాంత్‌రెడ్డి, ఏఈవో ప్రకాశ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, ఇందల్వాయి వీడీసీ అధ్యక్షుడు శ్రీపతి జితేందర్, వివిధ వీడీసీల సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇందల్వాయి అటవీ రేంజ్ అధికారి రవిమోహన్ భట్

ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గంగుల సంతోష్‌కుమార్

నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఆర్డీవో సాయాగౌడ్

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 28 : ఎంపీడీవోల సంఘం జిల్లా కార్యవర్గాన్ని జిల్లాకేంద్రంలోని డీఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం ఎన్నుకున్నారు. ఎంపీడీవోలు సమావేశమై జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జడ్పీ సీఈవో డి.సాయాగౌడ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యవర్గం 2025-27 సంవత్సరం వరకు రెండేండ్లు కొనసాగనుంది. అధ్యక్షుడిగా గంగుల సంతోష్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా బి.శ్రీనివాసరావు, కోశాధికారిగా రాంనారాయణ, ఉపాధ్యక్షులుగా నీలావతి, బి.రాములునాయక్, జాయింట్ సెక్రటరీగా జి.వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎ.నాగ్‌నాథ్, పబ్లిసిటీ సెక్రటరీగా సతీశ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎ.బాలకిషన్, ఎన్.శంకర్, తిరుమల, రాజా శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

ఆరు గ్యారెంటీలను అమలుచేయాలి

వినతిపత్రం అందజేస్తున్న ఎంసీపీఐయూ నాయకులు

మోపాల్ (ఖలీల్‌వాడి), ఫిబ్రవరి 28 : కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఎంసీపీఐయూ నాయకుడు కర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మోపాల్ మండల కార్యాలయంలో నాయకులతో కలిసి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఒత్తిడి పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి, ఢిల్లీకి అఖిలపక్ష పార్టీల బృందాన్ని తీసుకపోవాలని కోరారు. నాయకులు తేజ, రజాక్, దేవేందర్ పాల్గొన్నారు.

గోదావరి పరీవాహక ప్రాంతాలకు వెళ్లొద్దు

రెంజల్ (శక్కర్‌నగర్), ఫిబ్రవరి 28: రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి పరీవాహక ప్రాంతాలకు ప్రజలు వెళ్లవద్దని ఎస్సై సాయన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 1 శనివారం మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తారని, నీటి ఉధృతి పెరుగుతుందని తెలిపారు. పుష్కర ఘాట్ల వద్ద కూడా భక్తులు నీటి ప్రవాహాన్ని గమనించాలని సూచించారు.

వివాహిత అదృశ్యం

కారం సుజాత

మాక్లూర్, ఫిబ్రవరి28: మండలంలోని చిక్లీ గ్రామానికి చెందిన వివాహిత కారం సుజాత అదృశ్యమైనట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. భర్త కారం నవీన్‌తో గొడవ పడి ఈనెల 15న సుజాత ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ లభించక పోవడంతో భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD
ABR NO.311 OF 2024

Between:
Jashu Chit Fund Pvt Ltd. Kamareddy represented by its Branch Manager Mr.D.Krishna Hari
...Disputant
And
M.Charan Raj and others
...Opponents
To
Opp.No.4 Ch.Ganga Kumar S/o. Gangadhar, aged about 38 Years, Occ: School Asst. R/o. H.No. 3-132/19, Vill: Chepur, Mdl: Armoor, Dt. Nizamabad.
The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 05.03.2025 at 11.00 A.M. You are called upon here by to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.
// By Order of the Deputy Registrar of Chits/Arbitrator//
Sd/- Deputy Registrar of Chits/ Arbitrator. Kavitha Complex, Nizamabad.

నాణ్యమైన భోజనం అందించాలి

మాక్లూర్ కేజీబీవీలో వంటగదిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్

మాక్లూర్, ఫిబ్రవరి28: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, మహిళా జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. కేజీబీవీలోని వంటగదిలో ఉన్న సామగ్రిని పరిశీలించారు. ఉపాధ్యాయినుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎస్వో స్రవంతి, ఎంపీవో శ్రీనివాస్, ఏఎన్ఎం ఈశ్వరీ ఉన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

మినీ గురుకుల పాఠశాలలో నిల్వ ఉన్న నూనె ప్యాకెట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

మాక్లూర్, ఫిబ్రవరి 28: స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఎలియాతండాలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకుల పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులోని వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అన్ని రకాల ఔషధాలు సరఫరా అవుతున్నాయా అని ఆరా తీశారు. రక్తపోటు, డయాబెటిక్ పరీక్షలు ప్రతి రోజూ సగటున ఎంతమందికి నిర్వహిస్తున్నారు? రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ రూంను సందర్శించి వ్యాక్సిన్లు, స్టోర్ రూంలోని మందుల గడువు తేదీని పరిశీలించారు. దవాఖాన పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కనీసం రెండు రోజులకోసారి అయినా పరిసరాలు శుభ్రం చేసేలా సిబ్బందిని కేటాయించాలని ఎంపీవోను ఆదేశించారు.

పౌష్టికాహారమందించాలి

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. ఎలియాతండాలో గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకులాన్ని కలెక్టర్ సందర్శించి విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. కొత్త బియ్యం కేటాయించడంతో అన్నం మెత్తగా అవుతున్నదని నిర్వాహకులు తెలుపగా, బియ్యం నాణ్యతను కలెక్టర్ తనిఖీ చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన నిత్యావసర సరుకులను పరిశీలించారు. కలెక్టర్ వెంట మాక్లూర్ డిప్యూటీ తహసీల్దర్ పద్మలత, గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విద్యారాణి తదితరులు ఉన్నారు.

సమయపాలన పాటించాలి

నవీపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న డీసీహెచ్ఎస్ శ్రీనివాస్

నవీపేట, ఫిబ్రవరి 28: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్) శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును పరిశీలించారు. వైద్యులు కావ్య, ప్రవళికకు పలు సూచనలు చేశారు. దవాఖానలో ఓపీ, ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. వైద్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్, వైద్యులు కావ్య, ప్రవళిక దవాఖాన పర్యవేక్షకుడు, సిబ్బంది ఉన్నారు.

నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు

సుంకెట్‌లో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో తిరుమల

మోర్తాడ్, ఫిబ్రవరి 28: నర్సరీల నిర్వహణ విషయంలో కార్యదర్శులు నిర్లక్ష్యం వహించవద్దని ఎంపీడీవో తిరుమల సూచించారు. శుక్రవారం సుంకెట్ గ్రామంలోని నర్సరీని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ప్రతిరోజూ మొక్కలకు నీళ్లు పట్టించాలని చెప్పారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంటపాత్రలు, బియ్యం, కూరగాయలు శుభ్రంగా ఉండేట్లు చూసుకోవాలని చెప్పారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఆమె వెంట ఎంపీవో శ్రీధర్, జీపీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమ నేతకు సన్మానం

నవీపేట, ఫిబ్రవరి 28: తెలంగాణ మలి ఉద్యమ నేత, కవి అష్ట గంగాధర్‌ను గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. నాళేశ్వర్ పురాతన శివాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అష్ట గంగాధర్ బృందం సభ్యులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బినోలా సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు, మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

LOST PASSPORT

★I, BEJUGAM RAJU S/o. BEJUGAM NARASAIAH R/o. H.No:1-100/28/1, Chinnapur, Makloor, Nizamabad - 503003, TS., That on 17-02-2025, while travelling from Makloor MRO Office to Chinnapur, I lost my Original EMERGENCY CERTIFICATE passport bearing no. 826108 dated 05/09/2008, issued at KUWAIT, if anybody Found pls Contact - 9704337065
NTZ-338523

DOCUMENTS LOST

★I, SHAHEDA BEGUM W/o. LATE MOHAMMED MOIZUDDIN R/o. H.No: 12-4-308, Naseer Nagar, Siddipet Town and Dist. TS., I have lost my original Sale Deed Doct No.8578/2018 Open Plot No.1, Lies in Sy No. 188/A, B, C, 189/A, B,C & 191/A,B,C, Vide G.P.L.P. No. 2A/2002 if anyone found please Contact. 9346410689
NTZ-338409

DOCUMENTS LOST

★I, MOHAMMED YASEEN S/o. MOHAMMED IBRAHIM R/o. H.No:5-2-189/a, R.B. Nagar Colony, Kamareddy Town and Dist. TS., I have lost my original Sale Deed Doct No.2485/2018 Open Plot No. 1 Lies in Sy.No.188/A, 189/A, 191/A, 188/B, 189/B, 191/B, 188/C, 189/C, 191/C, Vide G.P.L.P.No.2A/2002, if anyone found please Contact 9346410689
NTZ-338408

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే. ప్రతి అదనపు లైనుక